

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 08 జనవరి 2025 పేజీలు : 04


# జర్నలిస్టులే ఆత్మబంధువులై అంతిమ వీడ్కోలు

- నందినేని దేవప్రసాద్ కు కన్నీటి వీడ్కోలు ..
- పార్థివ దేహం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి వితరణ











నందినేని దేవ ప్రసాద్ అంతిమ యాత్ర దృశ్యాలు



**అనంతపురము, జనవరి 7, ప్రభాతవార్త బ్యూరో**

సీనియర్ జర్నలిస్టు, అనంతపురము ప్రెస్ క్లబ్ పెద్దదిక్కు నందినేని దేవ ప్రసాద్(68)కు జర్నలిస్టులందరూ ఆత్మబంధువులై ఐక్యంగా అంతిమ యాత్ర నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. తీవ్ర అనారోగ్యంతో ఈ నెల 6వ తేదీ సాయంత్రం తుది శ్వాస వదిలిన ఆయన పార్థివదేహాన్ని ఆత్మీయులు స్థానిక జిల్లా ప్రెస్క్లబ్ నందు సందర్శనార్థం ఉంచారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ నుంచి అనంతపురం ప్రభుత్వం మెడికల్ కాలేజీ వరకు జర్నలిస్టులు ఐక్యంగా అంతిమయాత్రను ప్రారంభించారు. తోటి జర్నలిస్టులతో సన్నిహితంగా మెలగడం, ఎన్నో ఏళ్ళు మీడియాలో ఉండటం, అనంతపురం ప్రెస్ క్లబ్ పెద్దదిక్కుగా ఉండడం తదితర కారణాల వల్ల అంతిమయాత్రలో దేవ ప్రసాద్ పై అభిమానంతో ఎక్కువ మంది జర్నలిస్టులు పాల్గొనడం విశేషం.. పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండడం, బంధువులు ఎవరు లేకపోయినా మేమున్నామంటూ జర్నలిస్టులు ఎక్కువ సంఖ్యలో కదిలి వచ్చి అంతిమయాత్ర లో పాల్గొన్నారు. అనంతపురం ప్రెస్ క్లబ్ కమిటీ , సీనియర్ జర్నలిస్టుల అభిప్రాయం మేరకు దేవప్రసాద్ పార్థివదేహాన్ని అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించారు. ఉదయం 10:30 గంటలకు ప్రెస్ క్లబ్ వద్ద నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్, తెలుగు తల్లి విగ్రహం మీదుగా ప్రభుత్వ వైద కళాశాలకు చేరుకుంది. అక్కడ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు , సిబ్బంది సీనియర్ జర్నలిస్టులు టి.రామాంజనేయులు, భోగేశ్వర్ రెడ్డి, కేపి.కుమార్, ఆజాద్, పయ్యావుల ప్రవీణ్, రేపటి రామాంజనేయులు, చౌడప్ప, మార్కండేయులు, ప్రభాకర్ నాయుడు, పతకమూరి నాగరాజు, అన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాల బ్యూరోలు, పాత్రికేయులు సమక్షంలో దేవప్రసాద్ మృతదేహాన్ని వైద్య కళాశాలకు అప్పగించడం జరిగింది. దేవ ప్రసాద్ కు అత్యంత సన్నిహితులుగా ఉంటూ ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షించిన, అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ఆర్ టి వి నాయుడు, వీడియో జర్నలిస్టు సుధాకర్, సీనియర్ జర్నలిస్టులు శ్రీరాములు, సుబ్రహ్మణ్యం రెడ్డి, జంబుల రమేష్ రెడ్డి, రవి, కేశవ, తదితరులు అంతిమ సంస్కారానికి అవసరమైన ఏర్పాట్లను అందరి సహకారంతో చేశారు. ఆలంబన జనార్ధన్ కూడా తగిన రీతి లో స్పందించారు. వీరు అందించిన సేవలను ప్రతి ఒక్కరు కొనియాడారు. జర్నలిస్టులు స్ఫూర్తిదాయకంగా స్పందించిన తీరుపై ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు. సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్, పుట్టపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ తదితరులు వైద్య కళాశాల వద్ద దేవప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాగా అంతకు ముందు ప్రెస్ క్లబ్లో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, సిపిఎం నేతలు రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తదితర ఆ పార్టీ నాయకులు తో పాటు సిపిఐ నాయకులు నారాయణస్వామి, రాజారెడ్డి, మల్లికార్జున, తదితర ఆ పార్టీ నాయకులు దేవప్రసాద్ పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఇదేవిధంగా పలువురు ప్రజా సంఘ నాయకులు, ఉద్యోగ శాఖ నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు దేవప్రసాద్ మృతదేహానికి నివాళుల ర్పించి ప్రసాద్తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు.. ప్రసాద్ మృతదేహానికి నివాళులర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు మచ్చ రామలింగారెడ్డి, సాక్షి టివి శివారెడ్డి, మార్కండేయులు, విశ్వనాథ్, రామకృష్ణ, నాగభూషణ్, విజయ భాస్కర్ రెడ్డి, ఏబీఎన్ సురేష్, ఈటీవీ ప్రసాద్, ఎన్టీవీ శ్రీనివాసుల టెన్ టివి జగదీష్, సాయి ప్రసాద్, ఆనంద వర్ధన్, మంజునాథ్, రామలింగారెడ్డి, కుమార్, డేవిడ్, జయరామ్, తదితర మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు..

# త్వరలో ప్రైవేట్ విశ్వవిద్యాలయం కోసం దరఖాస్తు చేస్తున్నాం

- అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన - పివికెకె ఇంజినీరింగ్ కాలేజీకి పెరిగిన డిమాండ్
- మార్కెట్కు తగ్గట్టు సిలబస్ రూపొందించుకుంటున్నాం
- శ్రీకృష్ణదేవరాయ అగ్రికల్చరల్, సైన్స్ కాలేజీకి రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు
- శ్రీబాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ వెల్లడి



శ్రీబాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్

**అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో**

అంతర్జాతీయ ప్రమాణాలతో తమ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా బోధన అందిస్తున్నాం. మార్కెట్కు తగ్గట్టు సిలబస్ను రూపొందిస్తూ గత ఐదేళ్లలో ఎన్నో సమగ్ర మార్పులు తీసుకురావడం వల్ల తమ కళాశాలల్లో అడ్మిషన్లకు డిమాండ్ ఏర్పడిందని పివికెకె ఇంజినీరింగ్ కళాశాల బ్రాండ్ నేమ్ వచ్చి అడ్మిషన్లు బాగా పెరిగాయి. శ్రీకృష్ణదేవరాయ అగ్రికల్చర్ సైన్స్ కాలేజీకి సంబంధించి కాలేజీ, కోర్సులకు ఐసిఏఆర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమకు ఒక్కరికి గుర్తింపు వచ్చింది. శ్రీ బాలాజీ విద్యా సంస్థల తరపున త్వరలో ప్రైవేటు విశ్వవిద్యాలయం కోసం దరఖాస్తు చేస్తున్నట్లు శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ వెల్లడించారు. మంగళవారం ప్రభాతవార్త ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీబాలాజీ విద్యా సంస్థల తరపున చేస్తున్న కార్యక్రమాలను పల్లె వెంకటకృష్ణ కిషోర్ వివరించారు. 1991లో శ్రీబాలాజీ విద్యా సంస్థల సొసైటీ ఏర్పడింది. మొదట్లో పివికెకె డిగ్రీ కాలేజీ, స్కూల్ మాత్రమే ఉండేది. అంచెలంచెలుగా ఎంతో కష్టపడి విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం ద్వారా ఇప్పుడు శ్రీబాలాజీ విద్యా సంస్థల సొసైటీ అనుబంధంగా 46 కాలేజీలు ఉన్నాయి. మా విద్యా సంస్థల్లో 3,200 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. 17800 మంది విద్యార్థులు చదువుతున్నారు. 2019లో శ్రీబాలాజీ విద్యా సంస్థలకు చైర్మన్గా బాధ్యతలు స్వీకరించినట్లు పల్లె వెంకట కృష్ణ కిషోర్ తెలిపారు. నేను విదేశాల్లో చదివి, ఉద్యోగాలు చేయడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన అనుభవంతో శ్రీబాలాజీ విద్యా సంస్థల్లో గత ఐదేళ్లలో ఎన్నో మార్పులు తీసుకొచ్చాను. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు తగ్గట్టు అవసరమైతే కొత్త సిలబస్ను రూపొందించుకుంటూ తమ కళాశాలలను ఎంతో అభివృద్ధి చేశాను. ఒకవైపు కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మరోవైపు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా విద్యా బోధనను తీసుకొచ్చామని ఆయన తెలిపారు. స్టూడెంట్స్కు మిని ప్రాజెక్టులు తేవడంతోపాటు ఆయా ప్రాజెక్టుల్లో శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నాం. తమ విద్యాసంస్థల్లో పిహెచ్డి చేసిన వారే అత్యధికంగా ఫ్యాకల్టీలు ఉన్నారని ఆయన తెలిపారు. బాలాజీ విద్యా సంస్థలకు అనుబంధంగా ఉన్న పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నో మార్పులు తీసుకురావడం ద్వారా ఆ కాలేజీకి మంచి గుర్తింపు వచ్చింది. పివికెకె ఇంజినీరింగ్ కళాశాలకు ఒక బ్రాండ్ ఏర్పడటంతో అడ్మిషన్లు బాగా పెరిగాయని ఆయన వెల్లడించారు. పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో అధునాథనంగా లైబ్రేరీలు, క్లాస్ రూమ్లు, ఆట స్థలాలు ఈ విధంగా ఎన్నో అభివృద్ధి చేసినట్లు ఆయన వివరించారు.

శ్రీ బాలాజీ విద్యా సంస్థలకు సంబంధించి ఓవర్ ఆల్ కాలేజీలకు న్యాక్ తరపున ఎ గ్రేడ్ వచ్చిందని, యుజిసి నుంచి 2ఎఫ్ ఉందని, 10 ఇయర్స్ అటానమస్ స్టేట్లో ఉందని పల్లె వెంకట కృష్ణకిషోర్ తెలియజేశారు.

**ప్లేస్మెంట్స్పై ప్రత్యేక దృష్టి :**

తమ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందే విధంగా, రాణించే విధంగా శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నాం. బాలాజీ విద్యా సంస్థల్లో ప్లేస్మెంట్స్ కు శిక్షణ ఇచ్చేందుకు 11 మంది ట్రైనర్స్ ఉన్నారని, ముగ్గురు ప్లేస్మెంట్ ఆఫీసర్స్ ఉన్నారని ఆయన చెప్పారు. సిలబస్ను మార్కెట్కు తగ్గట్టుగా రూపొందించుకుని కూడా విద్యా బోధన అందిస్తున్నామని ఆయన చెప్పారు. శ్రీకృష్ణ దేవరాయ కాలేజీ అగ్రికల్చరల్ సైన్స్కు ప్రతిష్టాత్మకమైన ఐసిఏఆర్ నుంచి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని కాలేజీ, కోర్సులకు అక్రిడేషన్ వచ్చింది ఆంధ్రప్రదేశ్లో మా కాలేజీకి మాత్రమేనని ఆయన వెల్లడించారు. శ్రీబాలాజీ విద్యా సంస్థల తరుపున విద్యార్థులకు, సిబ్బందికి వర్కింగ్ పేరెంట్స్కు దాదాపు 56వేలమందికి ప్రతి యేటా ఇన్సురెన్స్ కడుతున్నామని ఆయన వెల్లడించారు. తమ విద్యా సంస్థల తరుపున సేవా కార్యక్రమాలు కూడా ప్రతియేటా ఎన్నో చేస్తున్నాం. అనాధ విద్యార్థులకు, అనాధాశ్రయాలకు ఆటల్లో రాణించిన వారికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల మన జిల్లా నుంచి ఒక నృత్య కళాకారిని జర్మనికి వెళ్తే శ్రీబాలాజీ విద్యా సంస్థల తరుపున 1.22 లక్షలు సహాయం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజలను ఆదుకోవడంలో శ్రీ బాలాజీ విద్యా సంస్థ ముందుంటోందన్నారు. బాలాజీ విద్యా సంస్థల్లో ఎన్సిసి క్యాడర్స్, బాలురు, బాలికల్లో ఉందన్నారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల సొసైటీకి పలు లైబ్రేరీలు ఉన్నాయని, లక్ష పుస్తకాల ద్వారా విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. 150 సిస్టమ్స్తో డిజిటల్ లైబ్రేరీలు ఉన్నాయని, తమ కళాశాలల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని చదువుకోసం కల్పిస్తూ ఆటల్లో కూడా విద్యార్థులను ప్రోత్సాహించే కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నామని త్వరలో ప్రైవేట్ విశ్వవిద్యాలయానికి దరఖాస్తు చేస్తున్నామని, దేశంలోనే ఒక మంచి గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయంగా తీర్చి దిద్దాలన్న ఆలోచనతో ఉన్నట్లు శ్రీబాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణకిషోర్ వెల్లడించారు.

# నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

- సరిపడే రక్తనిధి అందుబాటులో ఉంచాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్



ఆసుపత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్కుమార్



వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 7 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీని, ప్రభుత్వ హోమియో వైద్యశాలను, సిడి ప్రభుత్వ ఆసుపత్రిని, క్యాన్సర్ ఆసుపత్రిని జిజిహెచ్లోని రక్తనిధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా నగరంలోని ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీని తనిఖీ చేసి రోజుకు ఎంత మందికి రెడ్ క్రాస్ నుండి రక్తం తీసుకెళుతున్నారని ఇక్కడ మౌళిక సదుపాయాలు, టెక్నికల్ సిబ్బంది ఎంత మంది వున్నారని కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ హోమియో వైద్యశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. హోమియోవైద్యశాలకు మందులు సరఫరా అవుతున్నాయా అంటూ ఆరా తీశారు. ఇక్కడ వైద్య సేవలు బాగా అందిస్తున్నారా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల భవనాల స్థితిగతులను పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సిడి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రతి గదిని పరిశీలించి సదుపాయాలను వైద్యసేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఇక్కడ రోజుకు 300 నుండి 400 మంది రోగులు వస్తుండగా అవసరమైన మరింత మంది డాక్టర్లను నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, రెడ్క్రాస్ వైస్చైర్మన్ డాక్టర్ లక్ష్మణప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకరగౌడ్, టెక్నీషియన్ భాస్కర్, సిడి ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నవీన్, డాక్టర్ లత, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ మితున్, డాక్టర్ భారతి, రోగులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని శారదనగర్లో వున్న క్యాన్సర్ ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ రోగులకు వైద్య సేవలు, సదుపాయాల కల్పన గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. నగరంలోని ప్రభుత్వాసుపత్రిలోని రక్తనిధి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఖైదీల వార్డు పరిసరాలను పరిశీలించారు. రక్తనిధి కేంద్రంలో పలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్ఎంఒ డాక్టర్ హేమలత, ఆర్ఎంఒ డాక్టర్ పద్మజ, డ్రగ్స్ ఏడి రమేష్రెడ్డి, ఎంఎస్ఐడిసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరువకొమ్మ వద్ద రవాణా ఆగేలా చర్యలు తీసుకోండి

- అధికారులను కోరిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



: మరువ కొమ్మ క్రాస్ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జనవరి 7 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రం శింగనమల మరువకొమ్మ వద్ద రవాణా ఆగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జాతీయ రహదారి అధికారులను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జాతీయ రోడ్డు అధికారులు స్థానిక అధికార లుతో కలిసి మరువకొమ్మ వద్ద బస్టాండ్ ఏర్పాటు కొరకు పరిశీలి ంచారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేది కలో జిల్లా కలెక్టర్ వినోద్కుమార్ దృష్టికి ప్రజలు బస్టాఫ్ గురించి ఎదుర్కొ ంటున్న సమస్యలను తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి స్వయంగా మరువ కొమ్మ ప్రాంతాన్ని పరిశీలించి బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేయాలని ఆదేశంచారు. అందులో భాగంగా జాతీయ రహదారి 544డిపై బస్టాఫ్ ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. కొత్తగా ఆరు లైన్ల ఏర్పాటుతో మరువ కొమ్మ వద్ద కాకుండా శివపు రం వద్ద బస్సులు నిలుపుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా మరువకొమ్మ వద్దకు బస్సులు వెళ్లకపోతే దాదాపు 10 గ్రామాలకు ప్రజారవాణా చాలా ఇబ్బందిగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రెండు నెలల నుంచి మరువకొమ్మ వద్ద బస్టాఫ్ కొరకు కూటమి నాయకులు అధికారులతో చర్చిస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా బస్టాఫ్ ఏర్పాటు చేసి ప్రజా రవాణా (ఓన్లీ ఫర్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ) కోసం అని బోర్డులు ఏర్పాటు చేయాలని హైవే అధికారులను కోరారు. బస్టాఫ్ ఏర్పాటుకు సంబంధించిన రోడ్డు మ్యాప్ తదితర అంశాలపై పై అధికారులతో చర్చించి నివేదిక సమర్పిస్తామని హైవే అధికా రులు తెలిపారు. వీలైనంత త్వరగా బస్టాఫ్ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# డ్రైనేజీ నిర్మాణాలకు అంచనాలు తయారు చేయండి

- నగర మేయర్ మహమ్మద్వసీం



అండర్ డ్రైనేజిని పరిశీలిస్తున్న నగర మేయర్ మహమ్మద్వసీం



డ్రైనేజీ కాలువను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 7 ప్రభాతవార్త**

నగరంలో పారిశుధ్య సమస్యలు పరిష్కారానికి అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజి నిర్మాణాలకు అంచనాలు తయారు చేయాలని నగర మేయర్ మహమ్మద్వసీం అధికారులను ఆదేశించారు. నగరంలోని 43, 46వ డివిజన్ల పరిధిలో మంగళవారం నగర మేయర్ మహమ్మద్వసీం డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్రెడ్డిలో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 46వ డివిజన్లోని ఇమామ్సాబ్ కాలువలో పూడిక తక్షణమే తీయించాలని ఆదేశించారు. కాలువలు లేకపోవడంతో పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా వుందని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన వెంటనే ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీల ఏర్పాటుకు అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాలని ఆదేశించారు. పలు ప్రాంతాల్లో డ్రైనేజీల మీద సిమెంట్ పలకలు, స్లాబులు లేకపోవడంతో వెంటనే వాటిని ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఇషాక్, రాజేశ్వరి, సైఫుల్లాబేగ్, అబుసాలేహా, ఇఇ రాధాకృష్ణ, డిఇ నరసింహులు, ఎఇ రాజశేఖర్రెడ్డి, వైసిపి నాయకులు దాదాఖలందర్, కాకర్ల శీన, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# యువశక్తి పైనే దేశ పురోభివృద్ధి

ఎఐవైఎఫ్ జిల్లా మహాసభలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం, జనవరి 07 ప్రభాతవార్త:**

భారతదేశ పురోభివృద్ధిలో యువశక్తిదే కీలకపాత్రని ప్రభుత్వ విప్, రాయ దుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టంచేశారు. రాయదుర్గంలో మంగళ వారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అఖిల భారత యువజన సమైఖ్య (ఎఐవైఎఫ్) జిల్లా మహాసభల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయన మాటానడుతూ యువతను సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద డంలో కమ్యూనిస్టు పార్టీ నిబద్ధత కలిగిన వ్యక్తులకు నిలయంగా ఉండేదన్నా రు. సమాజం బాగుండాలి, పది మందికి సాయపడాలనే ఆలోచించే వారెం దరో నమ్మిన సిద్ధాంతాల కోసం ఆస్థులు, ప్రాణాలు కూడా పోగొట్టుకు న్నారన్నారు. ఎందరో రాజీలేని పోరాట యోధుల పుట్టినిలైనా పార్టీ తదనం తర పరిణామాల్లో ఎన్నో చీలికలు, పేలికలైనా సిద్ధాంతాలకు కట్టుపడ్డ వారికి తరువాత ఎన్ని అవరోదాలు, అడ్డంకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతాల వెనుకే నడిచారన్నారు. అలాంటి పార్టీ అనుబంధ సంస్థయినా యువజన విభాగం ఎంతో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వస్తోందన్నారు. విద్యార్థి దశ లోనే ప్రపంచ సమకాలీన అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తుం డటం ఇక్కడే జరుగుతోందన్నారు. విద్యార్థి సంఘాల్లో రాణించే వారికి యువజన విభాగంలో, ఆతరువాత ప్రధాన పార్టీల్లో అవకాశం కల్పిస్తున్నారన్నారు. సైద్ధాంతిక విలువలతో తీర్చిదిద్దబడ్డ వారు ప్రధాన పార్టీల్లోకి వచ్చాక చురుగ్గా రాణిస్తూ సమాజ సేవా తత్పరతను చాటు కొంటున్నారన్నారు. స్వార్థ ఆలోచనలు విడనాడి, సక్రమైన మార్గంలో అడుగులు వేసే వారే అతి పెద్ద శక్తిగా దేశం ఎదడటానికి దోహదప డుతు న్నారన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం ము ఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్ని స్తున్నార న్నారు. విరివిగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి ఎంతగానో ప్రయత్ని స్తున్న ట్లు వివరించారు. 20లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు శ్రమిస్తు న్నారన్నారు. కేవలం ఉపాధి పొం దటమే కాకుండా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి సంకల్ప పూనాలన్నారు. కమ్యూనిస్టు పార్టీల్లో పనిచేసిన వారు ధైర్యంగా ముందడుగు వేయ గల శక్తిని అందుకొంటున్నారన్నారు. నేటి యువశకిన తగిన తర్ఫీదుతో అవకాశాలను అందిపుచ్చు కోటానికి సిద్ధం కావాలని సూచించారు. దేశం మూ డవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే యువత పాత్రే కీలకమన్నారు. యువత జీవిత లక్ష్యాన్ని చేరుకోటానికి యువజన విభాగం తోడుగా ఉం టుందనే ఆశాభావం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్య దర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ తాలుకా కార్య దర్శి ఎం. నాగార్జున, ఎఐవైఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు, సిపిఐ నాయకులు నరసింహులు, తిప్పే స్వామి, దుర్గప్ప, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

02ATP07_02ATP07.qxd 07-01-2025 PM 11:27 Page 1



## పొట్ట కూటికోసం వెళ్లి ప్రాణాలు పణంగా పెట్టి

- విద్యుదాఘాతంతో యువ కార్మికునికి తీవ్రగాయాలు
-క్షతగాత్రున్ని బెంగుళూరుకు తరలింపు

**చిలమత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త**



చికిత్స పొందుతున్న కార్మికుడు సురేష్

పొట్ట కూటికోసం వెళ్లిన యువకార్మికుడు పనులు చేస్తూ విద్యుదాఘాతానికి గురై తన ప్రాణాల మీదకు తెచ్చుకుని తీవ్ర గాయాలపాలైన ఘటన చిలమత్తూరు మండలం కొడికొండ గ్రామం సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. చిలమత్తూరుకు చెందిన యువ కార్మికుడు సురేష్ కొడికొండ గ్రామం వద్ద ఓ వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ పనుల కోసం కూలిగా వెళ్లాడు. ఫోల్ ఎవరు ఎక్కమని చెప్పారో తెలియదు కానీ ఫోల్ ఎక్కి పనిచేస్తుండగా ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే అప్రమత్తమైన గుత్తేదారుడు తోటి కార్మికులు బాధితున్ని చికిత్స కోసం చిక్‌బళ్లాపూర్‌కు తరలించగా మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకు తరలించారు. ఎల్‌సి ఇవ్వక పోవడమే ప్రమాదానికి ముఖ్య కారణమని తెలుస్తోంది. ఈ విషయంపై ప్రభాతవార్త ఏఇ జయవర్ధన్‌రెడ్డిని వివరణ కోరగా కొడికొండ గ్రామం బయట ఒక వ్యవసాయ క్షేత్రంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు నిబంధనల ప్రకారం ఎస్టిమేట్ వేశామని పనులను కాంట్రాక్టర్ ఆనంద్‌రెడ్డికి అప్పగించామని ఉదయం పనులకు వెళ్లిన సమయంలో ప్రమాదం జరిగిందని సమాచారం అక్కడి వారు అందించారని అయితే ఫోల్ ఎక్కిన సందర్భంలో తనకు గాని, సిబ్బందికి గానీ ఎల్‌సి ఇవ్వమని ఎవరూ కోరలేదని, ప్రమాద ఘటన తీరును పరిశీలించేందుకు తానే క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేశానన్నారు. ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందించానన్నారు. ఒక్కగానొక్క కుమారుడు విద్యుదాఘాతానికి గురవడంతో క్షతగాత్రుడి కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తమ కుమారుడి మెరుగైన చికిత్సకు కాంట్రాక్టర్‌తో పాటు శాఖ అధికారులు ఆదుకోవాలన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

- మానవత్వం చాటిన టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

**హిందూపురం జనవరి 7 ప్రభాతవార్త**

రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తి శవానికి అంత్యక్రియలను పట్టణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు యుగంధర్(చింటూ) నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ఎక్కడో పుట్టి.. పెరిగి.. ఇక్కడ హిందూపురం గుడ్డం సమీపంలో రైలు కిందపడి బలవన్మరణం చెందాడు గుర్తుతెలియని వ్యక్తి. ఈనెల 4 వ తేదీ రాత్రి ఈ దుర్ఘటన జరగగా స్థానిక రైల్వే పోలీసులు అనాధ శవాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహింప చేశారు. మృతుని ఫోటోలు మీడియాలో విడుదల చేసినప్పటికీ అతనికి సంబంధించిన వారెవరు రెండు రోజులైనా రాలేదు. దీంతో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించే చింటూ కు పోలీసులు సమాచారం అందించారు. ఈ మేరకు మంగళవారం అంబులెన్స్ వాహనం లో మోతుకపల్లి వద్ద ఉన్న స్మశాన వాటికకు తరలించి సంప్రదాయ రీతిలో అనాధ శవానికి అంత్యక్రియలను నిర్వహించారు. దిలీప్, రైల్వే పోలీసు తదితరులు వెంట ఉన్నారు. అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, ప్రాణాపాయంలో ఉన్నవారికి రక్తదానం చేయడం తదితర సేవా కార్యక్రమాలను చింటూ నిర్వహిస్తూ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

## శ్రీ షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



సాయి కాలేశ్వర స్వామి ఫైల్ ఫోటో

**పెనుకొండ జనవరి 7 ప్రభాతవార్త**

పట్టణంలో పట్టణ నెలకొన్న శ్రీ షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు శిల్పా తెలిపారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ సాయి కాలేశ్వర స్వామి 52వ జయంతి పురస్కరించుకొని వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. శిబిరంలో ఐదు రోజులపాటు చెవి ముక్కు గొంతు చర్మం కండరాలు కీళ్ల నొప్పులు పంటి నొప్పులు వంటి వ్యాధులకు వైద్యము అవసరమైన వారికి చికిత్సలు చేయనున్నట్లు ఆమె తెలిపారు వ్యాధిగ్రస్తులు ముందుగా శిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకులం నుండి టోకెన్లు పొందవలసి ఉంటుందన్నారు ఎలాంటి రుసుము లేకుండా అన్ని వ్యాధులకు ఉచితంగా వైద్యం అందించ బడుతుందని ఆమె తెలిపారు. శివ సాయి మందిరంలో 8వ తేదీన ఉదయము 9 గంటలకు శిబిరము ప్రారంభించబడుతుందన్నారు వైద్య శిబిరాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని అమె పిలుపునిచ్చారు.

## మా స్థలంలో దౌర్జన్యంగా రోడ్డు వేశారు

అధికారులపై హైకోర్టుకు వెళ్తాం

**పెనుకొండ జనవరి 7 ప్రభాతవార్త**



విలేకరులతో మాట్లాడుతున్న బాధితులు

పట్టణంలో కోనాపురంకు వెళ్లే దారికి మడకశిర రోడ్డు నుండి కనెక్ట్ చేస్తూ దౌర్జన్యం గా మా స్థలంలో సీసీ రోడ్డు అధికారుల నిర్మించారని బాధితులు పి సుధాకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి లు మీడియా ముందు వాపోయారు మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు పట్టణంలో 681 సర్వే నంబర్లు 15 సెంట్లు భూమిని తాము గత ఆరేళ్ల క్రితం కొనుగోలు చేశామన్నారు కోనాపురం రోడ్డు విలేజ్ స్కెచ్ లో 12 అడుగులు మాత్రమే ఉన్న తాము 20 అడుగులు దారి వదిలామన్నారు అయితే విలేజ్ మ్యాప్ లో ఉన్న విధంగా కాకుండా ఓ వ్యక్తికి ప్రయోజనం చేకూరేలా మరోచోట మా స్థలంలో దౌర్జన్యంగా అధికారులు రోడ్డు వేశారన్నారు. సదరు రోడ్డుపై ఇటీవల కోనాపురంకు చెందిన ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు స్థానిక తహసిల్దార్ మున్సిపల్ కమిషనర్లకు సదరు రోడ్డు పై సమగ్ర విచారణ చేసి కోర్టుకు సమర్పించాలని ఆదేశించిందన్నారు అప్పటిలో ఉన్న కమిషనర్ తహసిల్దార్ విలేజ్ మ్యాప్ లో ఉన్న విధంగానే రోడ్డు సక్రమంగా ఉన్నట్లు నివేదికలు ఇచ్చారు అయితే ప్రస్తుతాధికారులు ఓ వ్యక్తితో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకొని రికార్డుల్లో తారుమార చేసి తప్పుడు నివేదికలు ఇచ్చినట్లు ఆరోపించారు తామకు అన్యాయం చేసిన అధికారులపై హైకోర్టుకు వెళ్తామని తెలిపారు.

## 12 వరకు ఎస్సీ కులగణనపై అభ్యంతరాల స్వీకరణ

**శ్రీ సత్య సాయి జిల్లా, జనవరి, 7, ప్రభాతవార్త ప్రతినిధి:**

జనవరి 12వ తేదీ వరకు ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసిందని, ఈ నెల 12వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 16వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 20వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

## పాఠశాల గదికి మరమ్మతులు చేయిస్తాం

- లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్



ఉపాధ్యాయులతో లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

**లేపాక్షి, జనవరి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షి సమీపంలో వున్న ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా వున్న గదికి మరమ్మతు చేయిస్తానని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. శిథిలావస్థలో వున్న గదికి మరమ్మతులు చేయిస్తానని ప్రధానోపాధ్యాయులు వివిసి గిరి ఉపాధ్యాయులతో కలిసి చైర్మన్ రామానందన్‌ను కలిశారు. ఇందుకు స్పందించిన రామానందన్ వెంటనే పాఠశాల గదిని సందర్శించి 10వ తరగతి పరీక్షల సమయానికి మరమ్మతులు చేయిస్తానని హామి ఇచ్చారు. వెంటనే కాంట్రాక్టర్‌ను సంప్రదించి గదికి అయ్యే ఖర్చును తెలుసుకుని గది మరమ్మతులకు 1.20 లక్షలు ఖర్చు అవుతుందని రామానందన్ పేర్కొన్నారు. దీంతో పాటు రామామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుతో పాటు కరణం రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల అభివృద్ధికి నిరంతర కృషి

వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్గా డివి ఆంజనేయులు ప్రమాణ స్వీకారం



రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్గా డివి ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**సోమందేపల్లి జనవరి 7 ప్రభాతవార్త**

రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్గా సోమందేపల్లి మండలానికి చెందిన డివి ఆంజనేయులు పదవి ప్రమాణ స్వీకారం సోమవారం చేపట్టారు. విజయవాడలోని గొల్లపూడి లోని బీసీ సంక్షేమ భవన్లో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ తో సహా పలువు రూ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్గా కప్పట్రాళ్ల బొజ్జమ్మ, తో సహా 16 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు . ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివి ఆంజనేయులు మాట్లాడుతూ వాల్మీకుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. చట్టసభల్లో వాల్మీకులకు ప్రాతినిధ్యం పెంచేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. విద్యా రంగంలో వాల్మీకి యువత భవితకు ఆదర్శంగా నిలిచేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో సోముందేపల్లి మండల కన్వీనర్ సిద్ద లింగప్ప, మాజీ ఎంపీపీ వెంకటేశులు, పట్టణ అధ్యక్షులు వద్దే సూరి, చా కర్లపల్లి కురువ శ్రీరాములు, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, నడింపల్లి రామాంజనేయులు, మద్దిలేటి, డివి ఆంజనేయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహ



ప్రకృతి వ్యవసాయం చేస్తున్న దృశ్యం

**గుడిబండ జనవరి 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ప్రకృతి వ్యవసాయం అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిగతుర్పి గ్రామంలో భోజరాజు పొలంలో ముల్లంగి, ఆముదం, బీన్స్, చిక్కుడు,అనుప,తదితర కూరగాయలు, ఆకుకూరలు పంటల విత్తనాలను ఎటిఎం పద్దతిలో నాటారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం అధికారులు మాట్లాడుతూ రసాయనాల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంతో పంటలు పండించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటి రమేష్, యూనిట్ ఇంచార్జ్ హనుమంత రాయప్ప, చిగతుర్పి ఐసిఆర్పిలు లలిత, సంధ్య,అంబిక తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయ మరమ్మతుకు ప్రతిపాదనలు



ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలిస్తున్న అధికారులు మరియు ఎంపీపీ

**అమరాపురం జనవరి 7 ప్రభాతవార్త**

అమరాపురం మండల పరిషత్ కార్యాలయం పూర్తిగా పైకప్పు దెబ్బ తినడంతో మరమ్మత్తు పనులు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు పి ఆర్ డి ఈ ఈ వెంకటేశ్వర్లు , ఎంపీపీ ఈరన్న లుతెలిపారు. దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం క్షీణ దశకు చేరుకొందని పైకప్పు పెచ్చులు ఊడి ఇనుపచువ్వలు బయటకు కనిపించడంతోపాటు తుప్పు పట్టి కిందకు వేలాడుతున్నటువంటి నెలకొన్నది. మంగళవారం మడకశిర పంచాయతీరాజ్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ ఈరన్న, సీనియర్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్ లు ఎంపీడీవో కార్యాలయాన్ని పర్యవేక్షించారు.

భవనాల పైకప్పు వర్షాలకు తడిసి భవనం కారుతుండడంతో ఇనుప చువలు తుప్పు పట్టినట్లు గుర్తించారు. త్వరలో మరమత్తు పనులకు సంబంధించి నివేదికలు ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరుకు ప్రతిపాదనలను పంపనున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రస్తుతం కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహించడానికి ఎక్కడ ఊడుతుందోఅనే ఆందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు త్వరలో చర్యలు తీసుకొని మండల పరిషత్ కార్యాలయం పైకప్పు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఎంపీపీ ఈరన్న కోరారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

**అమరాపురం జనవరి 7 ప్రభాతవార్త**

మండల పరిధిలో అగ్రహారం గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప భార్య భాగ్యమ్మ(65)అనే మహిళ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ తెలిపారు. బాధితులు అందించిన వివరాల మేరకు తమ తోట సమీపంలో బావి ఉన్నట్లు అందులో ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ తెలిపారు.

## ఏపి నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి టౌన్ జనవరి 7 ప్రభాతవార్త**



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ మంత్రి పల్లె

విజయవాడలోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛాంబర్ లో ఇటీవల నూతనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన విజయా నంద్ ను పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లో అగ్ర భాగాన నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన సహాయ సహకారాలు అందిస్తున్నారని, మీరు మీ తోపాటు అధికార యంత్రాంగం అదే స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి, ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధికి తగిన తోడ్పాటు నివ్వాలని కోరారు.

## 100 టిడిపి సభ్యత్వాల నమోదు

**రామగిరి, జనవరి 7 ప్రభాతవార్త**



సభ్యత్వాలను నమోదు చేస్తున్న దృశ్యం

రాప్తాడు నియోజక వర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు గరిమేకలపల్లి టిడిపి సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి, పెద్దమ్మ ఆదేశాల మేరకు మంగళవారం ఎంసి పల్లి పంచాయితీలో ఎంసి పల్లి, మంగాపురం గ్రామంలో మాజీ సర్పంచు బిల్లే ముత్యాలన్న, వైస్ ఎంపిపి, 216 బిఎల్ఎ బ్యాంక్ ఆదినారాయణ, కంసలి నాగేష్, 217 బిఎల్ఎ గురు ప్రసాద్, కురువ ముత్యాలు, గొల్ల మహాత్మని వారి ఆధ్వర్యంలో 216, 217 బూత్‌లో 100 టిడిపి సభ్యత్వాలు నమోదు చేయడం జరిగింది.

## యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అగళి, జనవరి 7 ప్రభాతవార్త**

మంగళవారం అగళి ఎమ్మార్సి కార్యాలయం వద్ద ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు చేతులు మీదుగా యుటిఎఫ్ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆనవాయితీగా ప్రతి సంవత్సరం యూటిఎఫ్ శాఖ క్యాలెండర్‌ను ముద్రిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు రఘురాజు, ప్రధాన కార్యదర్శి మాచర్ల శివశంకర్, యుటిఎఫ్ నాయకులు హరికృష్ణ, ఉపాధ్యాయులు భరత్, హరికృష్ణ, షబ్బీర్ వలి, నాగేంద్రబాబు, రాజు, అకౌంటెంట్ రవి, తిప్పేస్వామిలు పాల్గొన్నారు. నూతన సంవత్సరం ఉపాధ్యాయులు అన్ని మంచే జరగాలని ఆకాంక్షించారు.

## చేపల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య

**తాడిమర్రి జనవరి 7 (ప్రభాతవార్త)**

చేపల పెంపకం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని అర్హులైన రైతులు చేపల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య సూచించారు. మంగళవారం మండల సమైక్య కార్యాలయం నందు మండల సమాఖ్య అధ్యక్షురాలు పోట్లమర్రి రాములమ్మ అధ్యక్షతన ఆక్వా యూనిట్ (కొర్రమీను) పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టుడైరెక్టర్ కె ఎన్ నర్సయ్యపాల్గొని రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల పెంపకం పై రైతు ఒక ఎకరా భూమి ఉండి నీరు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవచ్చు అనిఒకే సంవత్సరంలో మూడు పంటలు దిగుబడి చేసే అవకాశం ఈ సర్కులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం ద్వారా మీకు లభిస్తుంది అని అన్నారు. ప్రస్తుతం ఉన్న వనరులను వినియోగించుకోవడం వల్ల ఒక రైతు వారి ప్రస్తుత సంపాదన నుండి అనేక ప్రయోజనాలు పొంద వచ్చని ఆ రైతుకు బ్యాంకు ద్వారా కూడా లోను పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో..ఆక్వా కనెక్ట్ ఎండి సిహెచ్ యాదవ్ కిషన్, రామ్మోహన్, సత్యనారాయణ మేనేజర్ హరి ప్రసాద్ రమణప్ప తిశిలీ సాంబశివుడు ఉన్నతి సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ టీడియం 3 చేపల పెంపకం పై అవగాహన కల్పిస్తున్న అధికారులు. ఫోటో రేట్ అఫ్ టిడియం ఫోర్ సమావేశానికి హాజరైన మహిళా సంఘాల సభ్యులు

## సౌత్ జోన్ హాకీ టోర్నమెంట్లో పూల ప్రసాద్



పూల ప్రసాద్

**బుక్కపట్నం ప్రభాతవార్త జనవరి 7**

ఇటీవల 3వ తేదీ నుండి తమిళనాడు, చెన్నై లోని మద్రాస్ యూనివర్సిటీలో జరిగిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ టోర్నమెంట్‌లో బుక్కపట్నం క్రీడాకారుడు పూలప్రసాద్, నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ తాడిపత్రిలో, రెండవ సంవత్సరం చదువుతూ, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ హాకీ జట్టు తరపున పాల్గొన్నాడని , నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ రెడ్డి గారు తెలిపారు. వరుసగా మూడవ సారి శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ హాకీ జట్టు తరుపున పాల్గొన్నాడని ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

## యూటీఎఫ్ తరపున విద్యార్థులకు స్టడీ మేటీరియల్



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న దృశ్యం

**మడకశిర జనవరి 07 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బుల్లసముద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ సంఘం తరపున ముద్రణ అయ్యే స్టడీ మెటీరియల్ ను మంగళవారం అందించారు. పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులందరికీ ఉచితంగా 3500 రూపాయల మెటీరియల్ పంపిణీ చేశారు. పంపిణీ చేసిన మోడల్ పేపర్లకు సంభందించిన పుస్తకంను ప్రతి విద్యార్థి చదివితే ఖచ్చితంగా 10 వ తరగతిలో దాదాపుగా అందరూ విద్యార్థులు పాస్ అయ్యేందుకు అవకాశం ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రీ విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డిఈఓ క్రిష్టప్ప



విద్యార్థులను బోధన గురించి అడిగి తెలుసుకుంటున్న డిఈవో

**ధర్మవరం రూరల్ జనవరి 7 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండల మరియు పట్టణ పరిసర ప్రాంతాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను డిఇఓ క్రిష్టప్ప మంగళవారం తనిఖీ నిర్వహించారు ఈ క్రమంలో భాగంగా మండల పరిధిలోని ఉప్పు నేసిన పల్లి, పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల, బి ఎస్ ఆర్, బాలుర, బాలికల పాఠశాలలను ఆయన సందర్శించారు. పాఠశాలల్లో మోలిక సదుపాయాలని ఆరాధిస్తూ పాఠశాలలోని వివిధ రికార్డులను, మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడి చదువు ఎలా ఉంది? బోధన ఎలా చెబుతున్నారు? పాఠాలు బాగా అర్థమవుతున్నాయా? మధ్యాహ్న భోజనం నాణ్యతగా రుచిగా ఉందా? లేదా? అన్న వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక దశలో ఏ విధంగా చదువుకోవాలి అన్న విషయముపై విద్యార్థులకు అవగాహనను అందించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించి ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలను తీసుకురావాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయుని పైన ఉన్నదని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పట్టుదల క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప తెలియజేశారు. అలాగే పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నదని వచ్చే ఏడాదికి విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఆయన ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునేసిన పల్లి ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శైలజ, హిందీ పండిత్ వేణుగోపాలచార్యులు బి ఎస్ ఆర్ బాలుర బాలికల పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్ తోపాటు సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డీఈవో చేతుల మీదుగా డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తచెరువు జనవరి 7 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయులు సంఘం సత్యసాయి జిల్లా శాఖ తరపన ఆ సంఘం నాయకులు మంగళవారం డీఈవో జీ క్రిష్టప్ప ను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయులు సంఘం రూపొందించిన నూతన క్యాలెండర్ డైరీ ని డీఈఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు ప్రధానోపాధ్యాయులు సమస్యలను డీఈఓ దృష్టికి తీసుకువెళ్లారు ఆయన సానుకూలంగా స్పందించినట్లుగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయులు సంఘ అధ్యక్షులు నాగార్జున భాస్కర్ రెడ్డి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహా నిర్మూలన మనందరి బాధ్యత




ఆర్డీజీ 08: మాట్లాడుతున్న సిడిపిఓ లక్ష్మి ప్రసన్న

**కణేకల్లు, జనవరి 07 ప్రభాతవార్త:**

బాల్య వివాహాల నిర్మూలనే మనందరి బాధ్యతగా తీసుకొని పనిచేయాలని సిడిపిఓ అన్నారు. సిడిపిఓ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్య వివాహం జరుగకుండా చూడటం, బాలిక విద్యను ప్రోత్సహించడం,వీరి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి బాల్య వివాహం జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యువక్త వయస్సులో హార్మోన్ వల్ల వారి ఆలోచనలో వచ్చే మార్పులు, శారీరక మార్పులపై సచివాలయం మహిళా సంరక్షక కార్యదర్శులు, వెల్ఫేర్ అసిసెంట్లు, నోడల్ ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు అందరికి శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహసీల్దార్ ఫణికుమార్ మాట్లాడుతూ ఎక్కడైనా చైల్డ్ మ్యారేజ్ సమాచారం ఉంటే తమకు తెలియజేయాలన్నారు. మండలంలో ఎక్కడా కూడా చైల్డ్ మ్యారేజ్ జరుగకుండా ప్రతిఒక్కరు తమ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ బాల్య వివాహం సమాజ అభివృద్ధికి ఆటంకం కనుక 18సంవత్సరాల లోపు అమ్మాయిలకు పెళ్లిళ్లు చేసే సంస్కృతిని రూపుమాపే దిశగా అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫనికుమార్, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎఎస్సై శంకర్‌రెడ్డి, ఎంఈఓలు లక్ష్మన్న, భవాని శంకర్, డాక్టర్ శిరీష, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లు, ఎఎన్ఎం వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

సామాజిక కార్యకర్త బి ఎం నాదల్

**రాయదుర్గం టౌన్ జనవరి 7 ప్రభాతవార్త**



సామాజిక కార్యకర్త బి.ఎం. నాదల్

రాష్ట్రంలో చాప కింద నీరు లాగా హెచ్ఎంపి వి వైరస్ దేశంలో మెల్లగా వ్యాప్తిస్తోంది కనుక ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని ఆధునిక యుగంలో నిరంతరం ఆరోగ్యంపై అవగాహన అవసరమని ప్రస్తుతం చలికాలంలో ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త రాయదుర్గం బిఎం నాదల్ పేర్కొన్నారు. ముఖ్యంగా శీతాకాలంలో యోగా వ్యాయామం తప్పనిసరిగా చెయ్యాలన్నారు. ఉదయం చలి తీవ్రత తగ్గిన తర్వాత నడకకు వెళ్లాలని చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు వాహనాలపై వెళ్లేవారు ముఖ్యంగా హెల్మెట్ లేదా మాస్క్ ధరించాలని లేని పక్షంలో రెస్పి రెస్ట్రక్టును చికాకు పరచ చాతి నొప్పి లేదా ఆస్మాకు దారితీస్తుంది. ఈ సీజన్ లో ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు శరీరంపై ప్రభావం చూపుతాయి. తేమశాతం తగ్గిపోవడంతో చర్మ రక్షణ, శక్తి సన్నగిల్లుతుందన్నారు. మహిళలు పురుషులు వృద్ధులు ఆస్తమా, నిమోనియా బాధితులు ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటా రన్నారు. కావున జాగ్రత్తలతో ఆరోగ్యాలను కాపాడుకోవాలని వైద్య నిపుణులు తెలియ జేస్తున్నారని సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ తెలిపారు. శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు త్వరగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవాలి. పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. ఫ్రిడ్జ్ లో పెట్టిన ఆహార పదార్థాలు, నీళ్ల తీసుకోవద్దు. అధిక కొవ్వు ఉన్న పదార్థాలు, చక్కెర అధికంగా ఉండే స్వీట్లు, కూల్ డ్రింక్స్ జోలికి అసలే వెళ్లకూడదు. అస్తమా, శ్వాస కోశ, వ్యాధులతో బాధపడేవారు చలి కాలంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. డస్ట్ ఎలర్జీ, స్కిన్ ఎలర్జీ ఉన్నవారు వైద్య నిప్పులను సంప్రదించి క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని సామాజిక కార్యకర్త నాదల్ సూచించారు. అప్పుడే వండిన ఆహారాన్ని తీసుకోవాలని. పొగ తాగకూడదు. తాగే వారిని పక్కన ఉండవద్దు. చలిగాల్లో ప్రయాణించాల్సిన వస్తే ఉన్ని దుస్తులు వేసుకొని మంకీ క్యాప్ ధరించాలి.

03ATP07_03ATP07.qxd 07-01-2025 PM 11:26 Page 1



## శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లించని కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలి

### - ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు జె.రాజారెడ్డి

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో

ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అనంతపురం నగరంలో ఐఎంఎల్ హాలులో ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా కోశాధికారి వెంకటేష్, అధ్యక్షత వహించారు. సమాధానంకి ముఖ్య అతిథులుగా ఏపి మెడికల్ కోశాధికారి వెంకటేష్ అధ్యక్షత వహించడం సమాధానంకి ముఖ్య అతిథులుగా ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (ఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జె.రాజారెడ్డి హాజరవడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జె.రాజారెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అనంతపురం నగరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ కళాశాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పని చేసే శానిటేషన్, సెక్యూరిటీ గార్డుల వేతనాలను పెంచాలని, ఇఎస్ఐ, ఇపిఐ కార్మికుల ఖాతాల్లో చెల్లించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26వేలకు పెంచాలని, కార్మికులకు పని ఒత్తిడి పనిచేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, మహిళలకు సంవత్సరానికి అదనంగా 15 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతా మని ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. నెల నెల కచ్చితంగా 1వ తేదిన కార్మికులు ఖాతాలో జీతాలు జమ చేయాలని, లేని పక్షంలో కాంట్రాక్టర్లపై ప్రత్యేక ఉద్య మానికి శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా కాంట్రాక్టర్లను హెచ్చ రించడం జరిగింది. అనంతరం నగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏపి మెడికల్ కాంట్రాక్టు ఎంప్లా యీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నగర అధ్యక్షులు జి.చిరం జీవి, నగర ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా వికె.కృ ష్ణుడు, ఉపాధ్యక్షులు పామీద, ధనలక్ష్మి, అంజలి, సహాయ కార్యదర్శిలు రేష్మ, వన్నూరు స్వామి, రామాంజమ్మ కమిటీ సభ్యులుగా 19 ఏకగ్రీవంగా అను కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర అధ్యక్ష కార్యదర్శిలు జి.చిరంజీవి, వికె.కృష్ణుడు, మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు శ్రీనివాసులు, మనోహర్, జిల్లా నాయకులు నల్లమ్మ, శోభ, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి

## పిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ విజయవంతం

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

అనంతపురం నగర కేంద్రంలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ పాఠశాలలో పిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రవికుమార్, ప్రతిభా భారతి ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ రంగస్వామి, నేతాజీ స్కూల్ హెచ్ఎం ప్రకాష్, అడ్వకేట్ వీరు యాదవ్, ప్రవీణ్, పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ ఆలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ ప్రశ్నపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా పిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10వ తరగతి మోడల్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి రాయాలని వారు పిలుపుని వ్వడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యద ర్శి ప్రతిభా భారతి, జిల్లా అధ్యక్షులు రవికుమార్‌లు మాటా ్లడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా పిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10వ తరగతి మోడల్ టెస్ట్‌కు జిల్లా వ్యాప్తంగా 3వేల మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొం టున్నారని కావున ప్రతి విద్యార్థి కూడా ఉత్తీర్ణులుగా పరీక్ష రాసి సమంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మౌనిక, పార్వతి, జ్యోతి, గంగాధర్, బాబు తదితరులు పాల్గొన్నారు.



మోడల్ క్వశ్చన్ పేపర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

## యస్‌వి డిగ్రీ కళాశాల విద్యార్థికి నలబై ఐదు లక్షల రూపాయల పెట్టుబడి రాక

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

స్థానిక ఎస్‌వి డిగ్రీ పిజి కళాశాలలో బికాం తృతీయ సంవత్సరం చదువుతున్న కె.యశ్వంత్ రెడ్డి, స్థాపించిన ధన్విన్ ఎకో ఫుడ్స్ స్టార్టప్‌కు అమెరికాకు చెందినటువంటి బ్లూప్లూట్ వెంచర్స్ యల్‌యల్‌సి నుంచి నలబై ఐదు లక్షల రూపాయలు పెట్టుబడిగా లభించిందని కళాశాల వైస్ చైర్మన్ సి.చంద్రధరరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే విద్యార్థికి 2023లో అటల్ ఇంక్యూబేషన్ సెంటర్ ఎస్కెయూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టార్టప్ జాతర అనే వేడుకలోనే బెస్ట్ స్టార్టప్ ఆఫ్‌ది ఇయర్ అనే ప్రశంసా పత్రం పొంది స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీం ద్వారా ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పొందారు. ఈ సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థి కె.యశ్వంత్‌రెడ్డిని చక్రధరరెడ్డి అభినందించారు. మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ఎవి. ప్రసాద్, ఏఓ శ్రీనాథ్, కళాశాల ఇంక్యుబేషన్ సెంటర్ కన్వీనర్ డా.యస్.రిజ్వా నాబేగం, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు యస్వం త్‌రెడ్డిని అభినందించారు.



మాట్లాడుతున్న దృశ్యం

## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిపన బిసిఆర్ దాస్



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిసిఆర్ దాస్

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

2025 సంవత్సరానికి సంబం ధించి ఎస్సీ, ఎస్టీలకు ఇతోదికమైన సేవలు అందించాలని ఇప్పటికే, గ్రామాలలో జిల్లా కలెక్టర్ బాగా స్పందిస్తున్నారని, పని విధానంలో ఏ అధికారిని బాధజతులని తిప్పు కోవద్దని అధికారుల చేత పనులు చేయిస్తున్న కలెక్టర్ గ్రామాలలో జనాలు చెప్పుకుంటు న్నారని, కావున జిల్లా కలెక్టర్ 2025 సంవత్సరం కూడా ఇదే విధంగా పని చేసి ప్రభుత్వానికి, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని శుభా కాంక్షలు తెలిపారు. జిల్లాలో గత ప్రభుత్వం మూతపడిన ఎస్సీ స్టేటస్ కార్పొరేష న్‌లను ప్రారం భించి ఎస్సీ, ఎస్టీలకు జీవనోపాధి కల్పించాలని, అదే విధంగా దళితులకు సామాజిక హోదా ఉండే విధంగా భూమి పంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో బిసిఆర్ దాస్‌తోపాటు మాల రాయుడు, సపేయర్స్ శివ, వీడియో శివ, రాయుడు, నాగేంద్ర, కుమార్‌లు ఉన్నారు.

## నాయనవారిపల్లిలో రెవెన్యూ సదస్సు

శింగనమల, జనవరి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయిన వారి పల్లిలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దారు బ్రహ్మయ్య మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరి స్తామని ఆయన తెలిపారు. రీ సర్వే చేసిన తర్వాత ఎల్‌పిఎంలో ఉన్నటు వంటి భూములను విడగొట్టు కోవాలనుకుంటే 50 రూపాయలు చలానా కట్టి సర్వే చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల సర్వేయర్ స్టీఫెన్ వరకుమార్, ఫారెస్ట్ ఆఫీసర్ రామ్మో హన్, ఎండోమెంట్ అధికారి గుర్రప్ప, సర్పంచు రమణమ్మ, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, గుర్రం లక్ష్మీనారాయణ, విఆర్ఓ నాగేంద్ర, దాదాపీర్, ఇన్‌చార్జ్ సర్వేయర్ శివానంద పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య

## ఓబిఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకోండి

### - జిల్లా వెనుకబడిన సేవా సహకార సంఘం సంచాలకులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

మేనేజింగ్ డైరెక్టర్, విజయవాడ వారు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు బిసి, ఇబిసి వారికి అనంతపురం జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను జిల్లా కలెక్టర్, అనంతపురం వారు మండలం/మున్సిపాలిటీ, బ్యాంకు/బ్రాంచి వారిగా ఆమోదించడం జరిగింది. కావున కార్పోరేషన్ వారీగా బిసి, ఇబిసి లబ్దిదారులకు ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేసుకొనుటకుగాను కావాల్సిన పత్రాలు ఆధార్, రేషన్, కుల సర్టిఫికెట్, ఇంకమ్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తయారు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన సేవా సహకార సంఘం సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులు నూతన వ్యవసాయ సాంకేతికతను అలవర్చుకోవాలి - గుత్తి ఏడిఏ వెంకటరాముడు



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు



కార్యక్రమానికి హాజరైన రైతులు

శింగనమల, జనవరి 7 ప్రభాతవార్త

రైతులు రానున్న రోజుల్లో నూతన వ్యవసాయ సాంకేతికతను అలవర్చుకోవా లని గుత్తి ఏడిఏ వెంకటరాముడు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాయినవారి పల్లి గ్రామంలో, శాస్త్ర వేత్తల ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బ్రహ్మయ్య, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మల్లేశ్వరి, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డా.భార్గవి, సీనియర్ సైంటిస్ట్ రేకులకుంట డా.బి.నారాయణస్వామి, మండల వ్యవసాయ అధికారి అన్వేష కుమార్; వెటర్నరీ డాక్టర్ మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సబిత, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, గుర్రం లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యల పై అవగాహన సదస్సు

బుక్కరాయసముద్రం జనవరి 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠ శాలలో మంగళవారం ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో స్మార్ట్ ఆశీర్వాద్ ప్రాజెక్టులో భాగంగా ఐటీసీ వారి సహకారంతో అయోడిన్ లోపం వలన కలిగే ఆరోగ్య సమస్యల పైన,సూక్ష్మ పోషకాహారం పైన అవగాహన సదస్సు నిర్వహించారు.అయోడిన్ లోపంవలన కలిగే సమస్యల పై డాక్టర్ చంద్రశేఖర్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ దాసరి సునీత,గ్రామసర్పంచు పార్వతి,పాల్గొన్నారు.వారితోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యారాలు వసుందరాదేవి,ఎంఈఓ నదిమా,ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది డిస్టిక్ కో ఆర్డినేటర్ దరగయ్య,ఐజీడి సిబ్బంది, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీపీ సునీత,సర్పంచు పార్వతి

## ఘనంగా బోనగిరి వరప్రసాద్‌రెడ్డి పుట్టీనరోజు వేడుకలు

### బోనగిరి వరప్రసాద్‌రెడ్డి నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలి. బోనగిరి కుటుంబ సభ్యులు,మిత్రులు,వైకాపా నాయకులు.

అనంతపురం రూరల్, జనవరి 07 ప్రభాతవార్త:

రాప్తాదు నియోజకవర్గ మా జీ యూత్ ప్రెసిడెంట్ వరప్రసాద్‌రెడ్డి నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని బోనగిరి కుటుంబ సభ్యులు,మిత్రులు,వైకాపా నాయకులు పేర్కొన్నారు.బోనగిరి వరప్రసాద్‌రెడ్డి జన్మ దిన వేడుకలను మంగళవారం ఆయన నివాసంలో బోనగిరి కుటుంబ సభ్యులు, మిత్రులు, రాప్తాదు నియోజకవర్గ వైకాపా నాయకులు కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాదు నియోజకవర్గ మాజీ యూత్ ప్రెసిడెంట్ వరప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజక వర్గంలోని వైకాపా నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలసి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 500 మందికి అన్నదానం చేశారు.



వరప్రసాద్‌రెడ్డి పుట్టీనరోజు సందర్బంగా అన్నదానం చేస్తున్న దృశ్యం.

## నూతన గృహా ప్రవేశానికి హాజరైయినా ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం జనవరి 7 ప్రభాతవార్త

దండువారిపల్లి గ్రామ సర్పంచు బండి రామక్రిష్ణ,బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మ కట్టవద్ద శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం సమీపంలో నూతనంగ నిర్మించుకున్న గృహాప్రవేశానికి శింగనమల నియోజ కవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ముఖ్యఅతిథులుగా హాజరైనారు. వారితోపాటు టిడిపి నాయకులు మండల కన్వీనరు అశోకుమార్,పసుపుల శ్రీరామిరెడ్డి,దండువారిపల్లి ఆది,పొడరాళ్ళ రవీంద్ర,మల్లేసు, చిన్నఆం జనేయులు,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్,సిపిఐ నియోజక వర్గం కార్యదర్శి నారాయణస్వామి,మండల కార్యదర్శి మర్రిస్వామి, నాయకులు శ్రీనివాలు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీపీ సునీత,సర్పంచు పార్వతి

## ప్రైవేట్, కార్పోరేట్ ఇంటర్ విద్యా సంస్థలకు తొత్తులుగా వ్యవహరిస్తున్న ఆర్ఐఓని తొలగించాలి

### - విప్లవ విద్యార్థి సంఘాల నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

అనంతపురంలో టవర్‌క్లాక్ సమీపంలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహం ముందు విప్లవ విద్యార్థి సం ఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్‌యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన, పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ అశోక్ మాట్లాడుతూ.. జిల్లాలోని అనేక ప్రైవేట్ కార్పోరేట్ ఇంటర్ కళాశాలల్లో పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళాశాలపై జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు ఇటువంటి చర్యలు చేపట్టడంలో విఫలం కావడం జరిగింది. ము ఖ్యంగా ప్రైవేట్ కార్పోరేట్ ఇంటర్ బోర్డు అధికారులు ఇటువంటి చర్యలు చేపట్టడంలో విఫలం కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వివి నాయకులు వెంకటేష్, ఏఐఎస్ఎ జిల్లా కీన్వనర్ బాలకృష్ణ, పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ సంజీవ్ రాజు, అశ్రఫ్ వలి, సంపత్ శశి తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

## ఎస్సీ కులగణనపై 12వ తేది వరకు అభ్యంతరాల స్వీకరణ

### - జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

ఎస్సీ కుల గణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 7వ తేదితో గడువు ముగియనుండటంతో మరొక 5 రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపి విధి విధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నెంబర్ జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 12వ తేది వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

## నార్పల పురుగు మందుల దుకాణాలపై కఠిన తనిఖీలు



పురుగు మందుల దుకాణాలపై తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

నార్పల,జనవరి 07 ప్రభాతవార్త:

నార్పల మండలంలోని పురుగు మందుల దుకాణాలను జిల్లా అధికారులు పర్యవేక్షణలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలకు సెంట్రల్ ఇన్సెక్టిసైడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ పూరి గోస్వామి విజయవాడ,జిల్లా వ్యవసాయ అధికారి యు. ఉమామహేశ్వరమ్మ అనంతపురం నాయకత్వం వహించారు. తనిఖీలలో ప్రధానంగా పరిశీలించిన పురుగు మందుల స్టాక్ లైసెన్సులు,స్టాక్ రిజిస్టర్లు,బిల్లింగ్ విధానం.రైతులకు నాణ్యమైన మందులు అందేలా చర్యలు కుంటామన్నారు.అధికారులు కీలకంగా సూచనలు తెలియజేస్తూ ప్రతి రైతుకు తప్పనిసరిగా కొనుగోలు రసీదు ఇవ్వాలి.ఎమ్మార్పీ ధరలకే మందులు విక్రయించాలి.కేవలం కాలపరిమితి ఉన్న మందులనే విక్రయించాలి. కాలం ముగిసిన మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. తిరుమల ట్రేడర్స్,సంకల్ప స్టోర్స్ వంటి దుకాణాల నుంచి నమూనాలను సేకరించి ల్యాబ్‌కి పంపారు.ఫలితాల ఆధారంగా నాణ్యతపై పూర్తి నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు.ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి సి.చన్న వీరస్వామి,సాంకేతిక అధికారులు ఏ.వెంకట్ కుమార్, ఆర్.రాకేష్ పాల్గొన్నారు.రైతుల భద్రతకు మరియు న్యాయమైన విక్రయాలకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేసారు.

## అనంతపురం నగరంలో ఘనంగా కాజా గరీబ్ నవాజ్ ఉరుసు మహోత్సవం

అనంతపురం కలెక్టరేట్ జనవరి 7 ప్రభాతవార్త

నగరంలోని ఇందిరానగర్ లో రెండవ రోడ్డు లో ఉన్న ఖాజాగరీబ్ నవాజ్ ఉరుసు మహోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా ఎంతో వైభవంగా ఉరుసు మహోత్సవం సందర్భంగా అన్నదానం గంధం ఊరేగింపు చాదర్ ఊరేగింపు ఉరుసు కార్యక్రమాన్ని నిర్వహకులు నిర్వహించడం గర్వకారణమని కొనియాడారు. ఇందిరానగర్ ప్రాంతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని కుల మతాలకు అతీతంగా నిర్వహించడం ఆనవాయితీగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇసాక్, నాయకులు దౌలా ,దాదా ఖలందర్ ,శీన ,భారతీ , తౌసీఫ్, అబ్జల్, జిలాన్, గైబు, చంద్, ఇమ్రాన్, ఇర్ఫాన్, బషీర్, తదితరులు పాల్గొన్నారు

## వచ్చామా..చూశామా..వెళ్లామా

### - తూట్రాళ్లపల్లిలో వివాదాస్పద స్థలంపై అధికారుల తీరు



క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతున్న ఎంపిడిఓ వీర్రాజు

యాడికి, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో ఓ ప్రధాన రహదారిపై ఇద్దరి వ్యక్తులపై నెలకొన్న వివాదం అధికారుల వద్దకు చేరుకోవడం వారు మంగళవారం వచ్చామా చూశామా వెళ్లామా అన్నట్లు విమర్శలకు తావిస్తోంది. ఈ స్థల వివాదం తరుచూ అధికారుల వద్దకు వస్తూనే వుంది. ఓ వైపు సోమవారం ఆ స్థలంలో నిర్మాణ పనులు చేపడుతూ వుండగా ఓ వ్యక్తి 100కు డయల్ చేసిన సమాచారంకు స్పందించిన పోలీసులు హుటావుటిన తరలివచ్చి నిర్మాణ పనులను అడ్డగించారు. సమస్య పరిష్కారం తదితర వివరాలు తెలుపుతూ కోర్టు నుండి వచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించడంపై సదరు వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి అక్కడే పోలీసులు నిద్రించడం గమనార్హం, స్పందించిన అధికారులు సోమవారం ఉదయం ఎంపిడిఓ వీర్రాజు, ఇఓఆర్‌డి శశికళలు క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ మొదలు పెట్టారు. అయితే సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఇద్దరి వ్యక్తుల మధ్య నలుగుతున్న సమస్యను వెంటనే పరిష్కరించాలని విమర్శకులు కోరుతున్నారు. సమస్యను పరిష్కరించి ఇరువురి వ్యక్తులపై నెలకొన్న వివాదాలను వెంటనే పరిష్కరించాలని విమర్శకులు కోరుతున్నారు.

## పోలీస్‌స్టేషన్ స్థలాన్ని పరిరక్షిస్తాం గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాస్



పోలీస్‌స్టేషన్ స్థలాన్ని పరిశీలిస్తున్న గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాస్

పామిడి, జనవరి 07 ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్ స్థలాన్ని పరిరక్షిస్తామని గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ స్థలాన్ని మంగళవారం పామిడి సిఐ యుగంధర్‌తో కలిసి గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాస్ పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ స్థలాన్ని అన్యాక్రాంతం కానివ్వబోమని తెలిపారు. ఇక్కడ మైనర్ ఇరిగేషన్ కాలువ పనులు జరుగుతున్నాయని మా స్థలానికి జరుగుగుతున్న పనులకు ఎలాంటి సంబందం లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఎస్ఎస్‌సి బోర్డు కార్యాలయం ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

విజయవాడలోని గొల్లపూడి వద్ద ఉన్న ప్రభుత్వ పరీక్షల కార్యాలయం ఉద్యోగుల సంఘం (ఎన్ఎస్‌సిబోర్డు)2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య, అసిస్టెంట్ కమిషనర్ గోవింద్‌నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం పర్యవేక్షకులు ఆదినారాయణ, సరళ కుమారి, లక్ష్మీనారాయణ, సిబ్బంది ఇలియాస్, సూర్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

## అపస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తునన అపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ డైరీ, కాలమానిని (క్యాలెండర్)లను మంగళవారం అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఏడి కృష్ణయ్య, ఏసి గోవిందనాయక్, పర్యవేక్షకులు ఆదినారాయణ, సరళ, డిసిఈబి సెక్రెటరీ గంధం శ్రీనివాసులు కలిసి ఆవిష్క రణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర గౌరవ సలహాదారులు వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, జిల్లా అధ్యక్షులు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరిస్వామి, మహిళా కార్యదర్శి మంజుశ్రీ, ఉపాధ్యక్షులు నాయుడు, జిల్లా కార్యదర్శి ఆదిశేషు, కార్యవర్గ సభ్యులు వరదరాజులు, చక్కెరప్ప, రమేష్, సురేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతుల భూమి సమస్యలపైనే రెవెన్యూ సదస్సు



నా భూమి సమస్యలను పరిష్కరించాలంటూ తహసీల్దార్‌కు వినతిపత్రం.

తనకల్లు, జనవరి 07 ప్రభాతవార్త:

తనకల్లు మండల కేంద్రంలో మంగళవారం తనకల్లు గ్రామ రెవెన్యూ సదస్సును తహసీల్దార్ శోభా సువర్ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల భూ సమస్యలు, వివాదాలు తదితర వాటికి సంబంధించిన అనేక మంది రైతులు అర్జీలు, వినతులు సమర్పించారు. పై అధికారుల ఆదేశాల ప్రకారం రెవెన్యూ సదస్సులో ఎవరైనా రైతులు తమ సమస్య పరిష్కరించమని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లయితే వారి సమస్యను 45రోజులలోపు పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని తహసీల్దార్ తెలిపారు. మండల రైతు సంఘం నాయకులు రెవెన్యూ సదస్సును అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శోభా సువర్ణమ్మకు రైతు సంఘం నాయకులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు వివి. రమణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను, రైతుల వినతులను పరిష్కరించని రెవెన్యూ సదస్సులు నిర్వహించడం వలన ఎటువంటి ప్రయోజనం లేదని తక్షణమే రెవెన్యూ సదస్సును ఆపివేయాలని రైతుల పక్షాన కోరారు. తహసీల్దార్ శోభ సువర్ణమ్మ సమాధానం ఇస్తూ పై అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నామని మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే కలెక్టర్‌ను అడగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు, గ్రామానికి చెందిన రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేమన్నస్వామి ఎంపిపి స్కూల్‌ను తనిఖీ చేసిన ఎంఈఓ తిరుపాల్‌నాయక్

నల్లచెరువు, జనవరి 07 ప్రభాతవార్త:

నల్లచెరువు మండలంలోని వేమన్నస్వామి ఎంపిపి స్కూల్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ తిరుపాల్‌నాయక్. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల పరిసర ప్రాంతాలను కలియ తిరుగిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో నిర్వాహకులు ప్రత్యేకమన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

04ATP07_04ATP07.qxd 07-01-2025 PM 11:24 Page 1



# భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, జనవరి 7 ప్రభాతవార్త

ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మండలంలోని గుండాల తాండాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రీ సర్వే, భూముల ఆన్‌లైన్, అసైన్డ్‌భూముల సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. సమస్యలను ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకరావాలని కోరారు. స్వీకరించిన అర్జీలకు 45 రోజుల్లోపు అధికారులు తప్పకుండా పరిష్కారం చూపాలని సూచించారు. ఇకపై ఏ రైతు కూడా భూ సమస్య వుందంటూ తన వద్దకు రాకూడదన్నారు. 2019 నుండి 2024 వరకు జరిగిన భూ రికార్డులను పరిశీలించి కబ్జాలు వుంటే అరికట్టాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ సదస్సులో 15 అర్జీలను అధికారులు స్వీకరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన అంగ న్‌వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిం చారు. పసుపుకుంకుమ కింద గర్భవతులకు ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున ఎమ్మెల్యే అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు గుమ్మనూరు నారా యణస్వామి, ఎంపిపి మాధ వి, డిఎల్‌డిఒ విజయలక్ష్మి, ఎంపి డిఒ శ్రీకాంత్‌చౌదరి, జెడ్ పిటిసి కదిరప్ప, ఎండోమెంట్ అధికారి మల్లికార్జున, డిప్యూటి తహశీల్దార్ షెక్షావలి, ఆర్ఐ హరిప్రసాద్, నాయకులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, రాయల్ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# వందేళ్ళ తరువాత జరిగిన భూముల రీసర్వేలో తేల్చిన లెక్కలే కరెక్ట్..!

## -1910 నుంచి 1925 మధ్య బ్రిటీష్ హయాంలో గొలుసులతో భూములు లెక్కించారు - రికార్డుల్లో భూమి తక్కువగా ఉంటే అప్పీల్‌కు వెళితే నోటీసులిచ్చి తగిన చర్యలు తీసుకుంటాం - ఇంటివద్దనే పరిష్కరించుకునే దాయాదుల మధ్య భూమి సమస్యలను కలెక్టరేట్ వరకు తెస్తున్నారు - రేణిమాకుపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



రేణిమాకులపల్లి గ్రామంలో నిర్వహి ంచిన రెవెన్యూ సదస్సులో మాట్లాడు తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



నివేశిత స్థలాలకు పోజిషన్ సర్టిఫికేట్ల పంపిణీ అనంతరం లబ్దిదారులతో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తదితరులు

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త

గత 1910 నుంచి 1925 మధ్య బ్రిటీష్ పాలనలో భూముల సర్వే జరుగగా 100 సంవత్సరాల తరువాత ఇప్పుడు అత్యాధు నికి టెక్నాలజీను ఉపయోగించి భూముల రీసర్వే జరిగిందని ఇప్పుడు జరిగిన సర్వే కరెక్టని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. ఉరవకొండ మండల పరిధిలోని రేణిమాకు లపల్లి గ్రామంలో మంగళవారం మధ్యాన్నం జరిగిన రెవెన్యూ సద స్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ వందేళ్ళ క్రితం గొలుసులతో భూ ముల కొలతలు జరిగాయని అది కరెక్టు కాదని ఇప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం డ్రోన్ టెక్నాలజీతో రీసర్వే జరిగిందని ఇప్పుడు తయారైన భూముల రికార్డులే కరెక్ట్ అన్నారు.

రికార్డుల్లో భూమి తక్కువగా ఉంటే అలాంటి వారు రికార్డులు సరిచేయాలని అప్పీల్ చేసుకుంటే అందరికీ నోటీసులు ఇచ్చి సర్వే చేయిస్తారని ఆపై భూమికి సర్వేయర్ హద్దులు నిర్ణయి స్తారన్నారు. ఇదంతా జరుగ డానికి కనీసం 2 నెలల సమయం పడు తుంద న్నారు. భూమి సమస్య లపై అర్జీలు ఇచ్చేవారు తమ మోబైల్ ఫోన్ నంబర్లను తప్పక పొందు పర్చాలని వారికి స్థానిక అధికారులు మోదలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మానిటరింగ్ సిబ్బంది ఫోన్ చేస్తారన్నారు. దాయా దుల మధ్య సమస్యలను కలెక్టరేట్ వరకు తెస్తున్నారని వాటిని ఇంట్లో లేదా పెద్ద మనుషులవద్ద పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. అలా చేయకపోవడంవల్ల ఇంటి గొడవలు వీధి, ఊరి గొడవలుగా మారి చివరి కోర్టులకు వెళుతున్నాయని వివరించారు. భూమి అనేద సంపదని దానికి సంబంధించిన పత్రాలు జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు. గ్రామాల్లో స్మశాన వాటికల సమస్యలు పరిష్కారా నికి చర్యలు తీసుకొంటున్నామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, మండల ప్రత్యేకాధికారి, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ రవి ప్రసాద్, డిప్యూ టీ తహశీల్దార్ భోగనగౌడ్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ పవన్‌కు మార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, దేవాదాయశాఖ మండల ఇంచార్జ్ విజయ్ కుమార్, గ్రామానికి చెందిన తేదేపా నాయకులు దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, విజయభాస్కర్, మోపిడి గోవిందు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**10 లబ్దిదారులకు ఇంటిస్థలాల పొజీషన్ సర్టిఫికేట్ల పంపిణీ :** కాగా గ్రామానికి చెందిన 10 మంది లబ్దిదారులకు ఇంటి స్థలాల పొజీషన్ సర్టిఫికేట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పంపిణీ చేశారు. రెవెన్యూ సదస్సులో భాగంగా గ్రామ కంఠంకు చెందిన సర్వే నంబర్ 39ఎ భూమిలో ఒక్కొక్క లబ్దిదారుకు 1.5 సెంట్ల నివేశిత స్థలం పొజీషన్ సర్టిఫికేట్లను పంపిణీ చేశారు.

# ఈ పాస్ బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలి

## - అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 7 ప్రభాతవార్త

ఈ పాసు బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రెవెన్యూకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, డిఆర్ఒ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, ఆర్డీఓలు, డిఎంసివిల్ సప్లైస్, డిఎస్ఒ, జిల్లా రిజిస్ట్రార్, సర్వే అం డ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి, జిల్లాలోని తహశీల్దార్లు, రీ సర్వే డిప్యూటి తహశీల్దార్లు, మండల సర్వేయర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి పొందే అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంలో వెనుకబడి వున్నామన్నారు. వీటిని అధికారులు గమనించి ప్రతి అర్జీని సంపూర్తిగా పరిశీలించి నాణ్యతతో పరిష్కంచాలని సూచించారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లపై కూడా ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా లబ్దిదారుల నుండి అభిప్రాయాన్ని తెలుసుకుంటోందని ఈ అంశాల్లో సిబ్బంది ప్రతి ఒక్కరూ వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందచేయాలన్నారు. వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఆయన సూచించారు. ఎక్కడ కూడా పెన్షన్ పంపిణీలో అవినీతి అన్నది రాకూడదన్నారు. అలాగే ధాన్యం సేకర ణపై కూడా ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని తీసుకు ంటోందని వారికి ధాన్యపు సేకరణ కోసం అవసరమైన సంచులు అందించాలని వారికి మద్దతు ధర అలాగే 48 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా సంబ ధిత శాఖతో జాయింట్ కలెక్టర్, సివిల్ సప్లైస్ డిఎం, తదితరులు మాట్లాడి రైతుల ఖాతాలో 48 గంటల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ సేవకు సం బంధించిన అర్జీలను సకాలంలో పరిష్కరి ంచేలా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ సాసు బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఇది ఒక మంచి సేవ అని ఇందుకు 150 రూపాయలు చెల్లిస్తే ఈ పాసు బుక్కును చక్కగా ముద్రించి ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు తెలియచేయాలన్నారు. మ్యుటేషన్ తదితరాల్లో ఆ లబ్దిదారుని ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్‌ను కూడా చేర్చాల్సి వుంటుందని కలెక్టర్ తెలియచేశారు.



జిల్లా కలెక్టర్ కలెక్టర్ వినోద్‌కుమార్

# కరువు బృందం తూతూ మంత్రం పర్యటనలు వద్దు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో తీవ్రమైన కరువు చాయలు ఏర్పడినాయి. తరతరాల నుంచి ఖరీఫ్, రబిలో కరువుతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. 2024 ఖరీఫ్ జూన్ మాసంలో అనంతపురం జిల్లా తీవ్రవర్షాభావం వల్ల 2,96,803 రైతులు, 42,587 హెక్టార్లు ఖరీఫ్ జూన్ మాసంలో అగ్రికల్చరల్ హార్టికల్చరల్ పంటలు సాగు చేయగా పంట కీటక దశ సెప్టెంబర్‌లో వర్షాలు రాకపోవడం వలన లక్షలాది ఎకరాల్లో వేసిన పంటలు అనావృష్టి, చీడపీడ లతో పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనివల్ల లక్షలాది రూపాయల పంట నష్టం జరిగింది. జిల్లాలో 31 మండలాల్లో పూర్తిగా కరువుతో నష్టపోవడం జరిగి ంది. మరో పక్క హెచ్‌ఎల్‌సి కెనాల్ ఆధునీకరణ లేక నీరు రాకపోవడంతో ఆయకట్టు కింద వేసిన పంటలు బీళ్లుగా మారిపోతున్నాయి. హంద్రీనీవా- నుంచి సరిగానీళ్లు వచ్చే పరిస్థితి లేదు. ఇప్పటికే వరుస కరువుల వల్ల రైతాంగము పూర్తిగా దెబ్బతిని ఆర్థికంగా నష్టపోయారు.

అప్పుల మీద అప్పులు పెరిగి పోయి. కుటుంబ పోషణ కూడా భారమై తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఇప్పటికే అప్పుల భారాలు మోయలేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకు ంటున్నారు. చివరకు పశువులకు కూడా పశుగ్రామం దొరకని పరిస్థితి ఏర్పడి ంది. అనేక గ్రామాల్లో త్రాగునీరు సమస్య వస్తోంది. రైతులు వ్యవ సాయ పనులు లేక పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. కాని ప్రభుత్వాల నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదు. జిల్లా అంతటా కరువు ఉంటే కేవలం 7 మండలాలు, నార్పల అనంతపురం, విడప నకల్లు, యాడకి, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, రాప్తాడు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి మిగతా మండలా లకు తీవ్ర అన్యాయం చేయడం జరిగింది. రబిలో కూడా దాదాపుగా లక్ష హెక్టార్లు పప్పు శెనగ, ఇతర చిరు ధాన్య పంటలు కూడా సాగు చేసినా కూడా అకాల వర్షాల వలన పప్పుశనగ పులుసు కారిపోయి పూత పిందె పూర్తిగా రాలిపోయి పప్పు శనగ ఎకరాకు రెండు క్వింటాళు కూడా రాని పరిస్థితి ఉంది. రబిలో ఖరీఫ్లఓ 31 మండ లాలను, రబిలో కూడా 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటి ంచి కరువు సహాయక చర్యలు చేపట్టాలి. ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవ డానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి వెంటనే ఆహార పంటలకు ఎకరాకు 30వేలు, అగ్రికల్చర్‌పం టలకు ఎకరాకు 50వేలు నష్టపరిహా రం ము, హార్టికల్చర్ పంటలకు ఎకరాకు లక్ష రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని, రైతుల అన్ని రకాల రుణాలను రద్దు చేయాలని,కరువు సహాయక చర్యలు చేపట్టి గ్రామాలలో ఉపాధి పనులు వెంటనే ప్రారంభిం చాలని, గత 14 సంవత్సరాలుగా ప్రాజెక్టులకు నిధులు వెచ్చించక ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు చేయక కాలువలు, బ్రిడ్జిలు గండ్లు పడ్డాయి, కంప, పిచ్చి మొక్కలతో కాలువలు నిండిపోయి నీటి జలాలు వృథా అవుతున్నాయి. కావున పిఎబిఆర్, హంద్రీనీవా, ప్రాజెక్టు పునరుద్దరణ కోసం కనీసము నిధులు కేటాయించాలి, అనంతపురం జిల్లా అత్యంత కరువు జిల్లా అయినందున కరువు సహాయక చర్యల్లో భాగంగా జిల్లా సమగ్రాభివృద్ధి కోసం 10వేల కోట్లు కేటాయించి కరువు చర్యలు ఉపశమనం కోసం నిధులు కేటాయించాలి, అనంతపురం జిల్లాలో పండ్ల తోటల అభివృద్ధి కోసం హార్టికల్చర్ హబ్‌ని ఏర్పాటు చేయాలి, అగ్రికల్చర్ పంటల కోసం, వాణిజ్య పంటల కోసం ఉద్యాన పంటల కోసం గిడ్డంగి కేంద్రాలు కొనుగోలు కేంద్రాలు కూడా నియో జకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలి, రైతులు పండించిన పంటల మద్దతు ధర కోసం స్వామినాథన్ కమిటీ సిఫార్సులు మేరకు సి+2 ప్లస్ 50 ప్రకారం మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రాయలసీమలోని పెండింగ్ నీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

## - రైతు పెట్టుబడి సాయం నిధులు విడుదల చేయాలి

## - ఏపిరైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య డిమాండ్

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నప్పటికీ రాయలసీమ కరువు నివారించే పెండింగ్ నీటి పారుదల ప్రాజెక్టులపై శ్రద్ద చూపించక పోవడంతోపాటు రైతు పెట్టుబడి సాయం నిధులను రైతులకు అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య, అనంతపురం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో రైతాంగానికి హామీలు ఆర్భాటముగా ప్రకటించి అధికారం చేజిక్కనో అనంతపురం తోకముడు చకుంటే రైతు సంఘం రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్నికల్లో రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతి రైతు కుటుంబానికి 20వేలు ఇస్తామని అధికారికి వచ్చిన వెంటనే ఇస్తామన్న హామీ ఇంత వరకు ఇవ్వకపోవడం బాధాకర మన్నారు. ఇటువంటి జాప్యంచేయకుండా తక్షణమే నిధులు విడుదల నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నారు. ఢిల్లీ కేంద్రంగా జరుగుతున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఢిల్లీ ఉద్యమకారులు ఏ పిలుపు ఇచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తున్నారు. ఢిల్లీ కేంద్రంగా జరుగుతున్న ఉద్య మంపై స్పందించాలని ఈశ్వ రయ్య కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ స్వామి నాథన్ సిఫార్సుల ప్రకారం సి2జి50 శాతం కలిపి మద్దతు ధరలు ప్రకటించి పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని డిమా ండ్ చేశారు. పంజాబు, హర్యా ణా రాష్ట్రాల్లో రైతుల సమస్యల పరిష్కారానికి గత నవంబర్ 21 నుంచి ఆమ రణ దీక్ష చేస్తున్న, జగ్జీత్‌సింగ్ దల్లెవాలే ప్రాణాల్ని కాపాడాలని, రైతుల డిమా ండ్ల పరి ష్కారానికి యుద్ధ ప్రతిపాదికిన చర్యలు చేపట్టాలని కోరారు. సుప్రీం కోర్టుచే ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ కూడా రైతుల రుణమాఫీ, మద్దతు చట్టబద్ద రైతాంగ ఆత్మహత్య నివారణ తదితర అంశాల పరిగణలోకి తీసుకో వాలని కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర్ కార్యదర ఇశ శ్రీరాములు, వ్యవసాయ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుకూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్నరైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య తదితరులు

# తహశీల్దార్ కార్యాలయంలో వేధిస్తున్న సిబ్బంది కొరత

## ఆలస్యం అవుతున్న కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు

## - సకాలంలో పనులు పూర్తికాక ప్రజలు రైతులకు తప్పని తిప్పలు

పామిడి, జనవరి 07 ప్రభాతవార్త

తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు ఆలస్యం అవుతుండగా సకాలంలో పనులు పూర్తికాక ప్రజలు రైతులకు తిప్పలు తప్పటం లేదు. కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నార్పలకు బదిలీ కాగా ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టిన సదరు ఉద్యోగి రోజులు గడువక మునుపే దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళటం ఇదేక్రమంలో ఇక్కడి ఆర్ఐ ఏసిబికి చిక్కటంతో ఆయన స్థానంలో వచ్చిన ఉద్యోగి సైతం దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళటం జరిగింది. గత కొన్నేళ్ళ క్రితం రికార్డు అసిస్టెంట్ పదవీ విరమణ పొందగా ఇప్పటికీ ఆయన స్థానంలో ఎవరికీ పోస్టింగ్ ఇవ్వలేదు. మేజర్ గ్రామాలైన ఎద్దులపల్లి, రామగిరి విఆర్‌ఓలు బదిలీ అవ్వటం, పామిడి విఆర్ఓ దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళటం, సోరకాయలపేట విఆర్ఓ గార్లదిన్నె పరిదిలో భూ సమస్యపై సస్పెండ్ అయినప్పటికీ వారి స్థానంలో ఉన్నతాధికారులు ఎవరినీ నియమించకపోవటం గమనార్హం.

రామరాజుపల్లి విఆర్ఓ పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో ఎవరికీ పోస్టింగ్ ఇవ్వకపోగా పాళ్యం, కత్రిమల విఆర్ఓలు ఉన్నత పోస్టింగ్ కోసం పరీక్షలకు సన్నద్ధం ఆయ్యేందుకు వారు సైతం సెలవులో ఉన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సద స్సుల గ్రామసభలు జరుగుతున్న క్రమంలో అనేక గ్రామాలకు ఆర్ఐ, విఆర్ఓ లు లేని కొరత కొట్టొచ్చినట్లు కనిపించింది. కార్యాలయానికి జిల్లా కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు, రెవెన్యూకి సంబ ంధించి ఎలాంటి వాటినైనా ఆన్‌లై న్‌లో అప్లోడ్ చేయటం, సమా చార హక్కు చట్టంకు సంబందించి వివరాలను అందజేయటంలో ముఖ్య పాత్రను పోషించే సీనియర్ అసిస్టెంట్, ఆర్ఐ పోస్టులు ఖాళీగానే ఉండ టంతో తహశీ ల్దార్, డిప్యూటీర్ అన్నీతామై వ్యవహ రిస్తూ పని ఒత్తిడితో కొట్టుమి ట్టాడుతున్నారు. భూములకు సంబందిం చిన సమస్యలతో కార్యాలయా న్ని ఆశ్రయిస్తున్న రైతులు, తమ సమస్యలను అధికారుల ద్వార పరిష్కారం చేసుకోవాలని వస్తు న్న ప్రజలు, విద్యనభ్యశించే క్రమంలో విద్యాసంస్థలకు అందించాల్సి న ధృవీ కరణ పత్రాల కోసం రోజుల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేయలేక విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉద్యోగుల కొరతపై దృష్టిని సారించి ఖాళీగా ఉన్న పోస్టుల్లో ఉద్యోగులను నియమించి ప్రజలు, రైతులు, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాల్సి న అవసరం ఎంతైనావుందని పలువురు కోరుతున్నారు.



పామిడి తహశీల్దార్ కార్యాలయం.

# ఉత్కంఠ భరితంగా సాగిన జె.సి టోర్నమెంట్

## - రెండవ రోజు హోరాహోరీగా కొనసాగిన ఆరు మ్యాచ్‌లు - క్రీడాస్ఫూర్తి అభినందనీయం ఎమ్మెల్యే జె.సి



జర్నలిస్టుకు బ్యాట్‌ను అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



జ్ఞాపిక అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జె.సి క్రికెట్ టోర్నమెంట్ రెండవ రోజు మంగళవారం హోరాహోరీగా సాగింది.

రెండవ రోజు నియో జకవర్గంలోని నాలుగు మండలాల నుండి 12 జట్లు ఉత్సా హంగా టోర్నీలో పాల్గొన్నాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్కంఠ భరితంగా మ్యాచ్‌లు జరుగగా ఆరు మ్యాచ్ ల్లో 12 జట్లు తలపడగా ఆరు మ్యాచ్‌లో విజేత లుగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ కొనసాగుతున్న తీరు అభినందనీయమన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి జట్టుకు 2500 రూపాయల విలువ గల బ్యాట్లను అందచేశారు. మొదటి మ్యాచ్‌లో టైగర్ టైటాన్స్ నిర్ణీత 8 ఓవర్లలో 109 పరుగులు సాధించి విజయం సాధించగా రెండవ మ్యాచ్‌లో ఆధార్‌కార్డు లెవెన్ 57 పరుగులతో విజయం సాధించగా మూడవ మ్యాచ్‌లో బిఎంబి బాయ్స్ 74 పరుగులతో విజయం సాధించగా నాల్గవ మ్యాచ్‌లో చిదంబరస్వామి పెద్దపప్పూరు జట్టు 101 పరుగులతో విజయం సాధించగా ఐదవ మ్యాచ్‌లో వెంకటాంపల్లి ఫ్రెండ్స్ జట్టు 72 పరుగులతో విజయం సాధించగా ఆరవ మ్యాచ్‌లో పెద్దవడుగూరు జట్టు 78 పరుగులతో విజయం సాధించినట్లు ప్రభుత్వ ఆర్గనైజర్లు కౌన్సిలర్ విజయ్‌కుమార్, సీనియర్ క్రికెటర్ కందన్, సుధీర్ తెలిపారు.

# సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్ర పోస్టర్‌లు ఆవిష్కరణ

అనంతపురం అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ (సేవాఘడ్), ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదిన నిర్వహిస్తున్న మాతా జగదాంబ, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్రను జయప్రదం చేద్దామని ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎస్.బాలాజీ నాయక్, పి.బాబు నాయక్ పిలుపుని చ్చారు. మంగళ వారం ఏఐబిఎస్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శాంతి సద్భావన రథయాత్ర పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ జన్మోత్సవం ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో ఉంటాయని అందులో భాగంగా జనవరి 26వ తేదిన శాంతి సద్భావన రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రథయాత్ర ద్వారా సంత్‌శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ప్రారంభమ వుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో భోగ్ కార్యక్రమం బంజారాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. 26వ తేదిన సాయంత్రం అనంతపురం రెండవ రోడ్డులోని బంజారా భవన్ నుంచి శాంతి సద్భావన రథ యాత్ర ప్రారంభమై టవర్‌క్లాక్ మ ఈదుగా ఆదర్శ నగర్‌లోని మారెమ్మ దేవాలయం, నాయక్ నగర్‌లోని మారెమ్మ దేవాలయం వద్ద రథయాత్ర ముగుస్తుంద నానరు. అక్క డే భక్తులకు అన్న ప్రసాదా లు అందిం చనున్నట్లు తెలిపారు. దేశం, రాష్ట్రం నలు మూలల నుంచి బంజారాలు తరలివస్తు న్నారని ఉమ్మడి అనంత పురం శ్రీ సత్యసాయి జిల్లాలోని బంజారాలు పెద్ద ఎత్తున హాజరై శాంతి సద్భావన రథయాత్రను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాఘడ్ ట్రస్ట్ కోశాధికారి ఎస్‌సి.బాలానాయక్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రం గ్లానా యక్, డాక్టర్ రమణ నాయక్, సేవామాల గురు రాజేంద్ర ప్రసాద్ గురుజి, ఏఐబిఎస్ఎస్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి శివమణిబాయి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు నాయ క్, విజయలక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# సమయపాలన పాటించని ఆర్టిసి బస్సులు

నంబులపూలకుంట, జనవరి 7 ప్రభాతవార్త

కదిరి - రాయచోటి ప్రధాన రహదారి గుండా వెళ్లే ఆర్టిసి బస్సులు సమయపాలన పాటి ంచకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బ ందులకు గురవుతున్నారు. వీరితోపాటు ప్రభుత్వ ఉద్యోగులు సైతం సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక ఇక్కట్లు పడుతున్నట్లు తెలుపుతున్నారు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమయపాలన పాటించే విధంగా చూడాలని తెలిపారు. రవాణా శాఖ మంత్రి ఉన్న అన్నమయ్య జిల్లా రాయచోటి నుంచి కదిరి వరకు వెళ్లే ఆర్టిసి బస్సులు భయాందోళనకు గురి అవుతున్నాయో ఏమో తెలియదు కానీ నిమిషాల వ్యవధిలో ఐదు ఆరు బస్సులు వెళ్తున్నాయి. రెండు నిమిషాలు గడిచిందా తర్వాత బస్సు కోసం గంటలు నిరీక్షించాల్సి వస్తోందని పలువురు ఉద్యోగులు ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే రానున్న కాలంలో రాస్తారోకో నిర్వహిస్తామన్నారు.



సమయపాలన పాటించని ఆర్టిసి బస్సు

# వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



నూతన దంపతులకు గిఫ్ట్ అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 7 ప్రభాతవార్త

పట్టణంలోని పుట్లూరు రోడ్డులో వున్న పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అందచేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.